ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 21.7.2025 సమయం :1310 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ సమావేశాలలో ఫలవంతమైన చర్చలు జరుగుతాయని, వాటి వల్ల దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత పటిష్ట పరచగలుగుతామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.
2. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమైన కొద్ది సేపటికే విపక్షాల ఆందోళన మధ్య పడ్డాయి.
3. హైదరాబాద్ ఆరాంఘర్ లో అత్యాధునిక బస్టాండ్‌ను నిర్మించడం కోసం తెచ్చేందుకు ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

PM-MONSOON SESSION

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలవంతంగా చర్చలు జరుపుతాయని దానివల్ల దేశ ప్రజాస్వామ్యాన్ని మరింతగా పటిష్ట పరచగలుగుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల ఈ ఉదయం విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి... ఈ సమావేశాలు దేశానికే గర్వకారణమని మన సమిష్టి విజయాలను వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. పార్టీ సభ్యులందరూ సభ సజావుగా జరిగేలాగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మన దేశ సైనిక సత్తాను ప్రపంచం వీక్షించిందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైనికులు 100% విజయం సాధించారని చెప్పారు. పార్టీలకతీతంగా దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ రాజకీయ పార్టీల సభ్యులు అనేక దేశాలకు తిరిగి సమిష్టిగా పాకిస్తాన్ పాత్ర గురించి అంతర్జాతీయ వేదిక పైన మన సందేశాన్ని సమర్ధవంతంగా వినిపించారని మోడీ చెప్పారు. అనేక హింసాత్మకమైన సవాళ్ళను భారత్ ఎదుర్కొందని, నక్సలిజం, మావోయిజం వాటి ప్రభావం ఈనాడు తగ్గిపోతుంద ప్రధానమంత్రి అన్నారు.

NSD

**LS-RS-ADJOURN:**

వివిధ అంశాలపై ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో లోక్సభ, రాజ్యసభ ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఈ ఉదయం 11 గంటలకు సమావేశమైన లోక్సభ తన పూర్వ సభ్యులు ఇటీవల దివంగతులైన 8 మందికి నివాళి అర్పించింది. పెహల్గామ్ ఉగ్రవాద దాడి, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతులకు కూడా సభ నివాళి అర్పించి వివిధ రాష్ట్రాల్లో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి విజయవంతంగా యాత్ర జరిపినందుకు గ్రూప్ కెప్టెన్ శుభాన్షుక్ శుక్లాకి, లోక్సభ స్పీకర్ ఓం బిర్లా సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లోక్సభ ప్రశ్నోత్తరాల సమయం చేపట్టిన వెంటనే కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీ, డిఎంకె మొదలైన ప్రతిపక్షాల సభ్యులు వివిధ అంశాలపై నినాదాలు ప్రారంభించారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో సభను మధ్యాహ్నం 12

గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగి, ప్రతిపక్ష సభ్యులు సభ ముందు భాగంలోకి దూసుకువచ్చారు. ఈ మధ్యాహ్నం రెండున్నరకి సభా కార్యకలాపాల సలహా సంఘం సమావేశం జరుగుతుందని కిరణ్ రిజిజు చెప్పారు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా వున్న, ప్రతిపక్షాల నిరసన జరపడం సబబు కాదని కిరణ్ రిజిజు చెప్పారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈవేళ ప్రారంభమయ్యాయి. ఆగస్టు 21వ తేదీ వరకు కొనసాగుతాయి ఈ కాలంలో 12 సార్లు సమావేశం అవుతుంది. ఆపరేషన్ సింధూర అనంతరం పార్లమెంట్ సమావేశాలు జరగడం ఇదే. మొదటిసారి 17 బిల్లులను చర్చకు ఆమోదానికి చేపడతారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి చెప్పారు.

NSD

PONNAM PRABHAKAR

హైదరాబాద్ లో అత్యాధునిక సౌకర్యాలతో మరో బస్టాండ్‌ను రాజేంద్రనగర్ వద్ద ఆరాంఘర్ ప్రాంతంలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఫోర్తు సిటీకి అనుసంధానంగా, మహబూబ్ నగర్, నల్లగొండ, వికారాబాద్ ప్రాంతాల ప్రజా రవాణాకు అనుగుణంగా ఈ బస్ స్టాండ్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పుడు ఉన్న ఎంజీబీఎస్, జేబీఎస్‌లకు దీటుగా నూతన బస్టాండ్‌ను నిర్మించాలని తెలంగాణ ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని మంత్రి వెల్లడించారు. జిల్లాల్లోని బస్ స్టాండ్లలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రజా రవాణా అవసరాల మేరకు కొత్త బస్సులను సమకూర్చుకుంటున్నామని ఆయన మీడియాకు తెలిపారు. ఆర్టీసీ నిర్వహణ నష్టాలను అధిగమించి లాభాల బాట పడుతుందన్నారు.

(DESK)

MANCHIRYALA – VIVEK VENKATASWAMI

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నట్టు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో రోడ్లు,

డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. చెన్నూరు మండలం కిష్టంపేటలో నిన్న జరిగిన కార్యక్రమంలో 246 మహిళా సంఘాలకు 25 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనుల కోసం 20 నుంచి 30 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. మహిళాసాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను కల్పిస్తుందన్నారు.

(PTC)

NALGONDA – N SAGAR

నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ప్రస్తుతం సాగర్ కు 65వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా, ప్రాజెక్టు నీటి మట్టం 568 అడుగులకు చేరడంతో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. ఎడమ కాలవతో పాటు హైదరాబాద్ తాగునీటి కి, విద్యుత్ ఉత్పత్తి కి కలిపి మొత్తంగా 18వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. జూరాల, సుంకేసుల జలాశయాల నుండి సాగర్ కు లక్ష 30వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా కుడి ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.

(PTC)

M NAGAR – PM DHAN DHANYA KRUSHI

పీఎం ధన్ ధాన్య కృషి యోజనకు కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం పట్ల నారాయణపేట జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకంలో భాగంగా నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపర్చటం సహా రుణలభ్యతను సులభతరం అవుతుందని రైతు సంఘం నాయకుడు బలరాం రెడ్డి ఆకాశవాణి ప్రతినిధికి తెలియచేశారు.

(Bytes బలరాం రెడ్డి రైతు సంఘం బండ)

స్ట్రింగర్ మహబూబ్ నగర్

TS RAINS

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడనున్నాయని తెలిపింది. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయని తెలియచేసింది.

(PN)

JANAGAMA

పీఎం శ్రీ పథకాన్ని జనగామ జిల్లాలోని మరో 8 పాఠశాలలకు విస్తరించారు. ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలల్లో కేంద్రం పథకం కింద ఫుల్ టైం వృత్తి విద్య కోర్సులను బోధిస్తున్నారు. కొత్తగా మల్కాపూర్, స్టేషన్ ఘన్పూర్, కూనూరు, పాలకుర్తిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ , చౌడారంలోని KGBV, జఫర్గఢ్లోని బాలికల పాఠశాలను ఎంపిక చేశారు. అందులో మైక్రో ఫైనాన్స్, డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, ప్లంబర్, సీయింగ్ మిషన్ ఆపరేటర్, హోమ్ హెల్త్ ఎయిడ్ ట్రైనీ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి. బోజన్న తెలిపారు.

(PTC)

ADILABAD - BANDH

ఆదిలాబాద్ జిల్లా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. జిల్లాలోని ఆదివాసీ సంస్థ తుడుందెబ్బ ఇచ్చిన బంద్ పిలుపునకు సీపీఎం, సీపీఐ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఉట్నూర్ ఏజెన్సీలో ప్రాంతాల్లో స్వచ్ఛందంగా హోటళ్లు, వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. కవ్వాల్ అటవీ సంరక్షణ పేరిట కేంద్రం ఇచ్చిన జీవో 49ను వ్యతిరేకిస్తూ బంద్ పాటిస్తున్నారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా

విజయ్ కుమార్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ, కవ్వాల్ అటవీ సంరక్షణ పేరుతో 339 ఆదివాసి గ్రామాలను అడవుల నుండి తరలించాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు.

(బైట్... కోవా విజయ్ కుమార్)

(PTC)

ASIFABAD - CONGRESS

జీవో 49 రద్దు చేయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ తెలిపారు. జీవో రద్దు అంశాన్ని మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు ల దృష్టికి తెచ్చామన్నారు. జీవోను నిలుపుదల చేయాలని అటవి శాఖ అధికారులకు మంత్రులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

(PTC)

గుత్తా సుఖేందర్ రెడ్డి

ఎన్నికల వ్యయాన్ని నియంత్రించడంపై సుప్రీం కోర్టు, ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆయన ఈ రోజు నల్లగొండలో మీడియాతో మాట్లాడారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఉండొద్దని, ఉచితాలు తగ్గించి ప్రజలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. రాజకీయాల్లో హూందాతనంతో కూడిన సంభాషణలను ప్రోత్సహించాల్సి అవసరం వుందన్నారు.

పిటిసి నల్గొండ